ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న టీబీజీకేఎస్ నాయకులు

కదం తొక్కిన కార్మిక లోకం

- గనుల వేలాన్ని వ్యతిరేకిస్తూ టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో నిరసనలు

గోదావరిఖని/రామగిరి, జూలై 1: కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకులను వేలం వేసేందుకు చేస్తున్న ప్రయత్నాలను నిలిపివేయాలని, సింగరేణి సంస్థకు చెందిన బొగ్గు నిల్వలను ఎట్టి పరిస్థితుల్లో వేలం వేయొద్దంటూ కార్మికులు కదం తొక్కారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆధ్వర్యంలో గనులపై కార్మికులు సోమవారం గనులపై నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. బొగ్గు గనుల వేలాన్ని నిరసిస్తూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం పిలుపు మేరకు ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-2లో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. అనం తరం ప్రాజెక్టు అధికారికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకుడు ఉప్పుల వెంక టే శ్వర్లు, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

5 నుంచి ఏఐటీయూసీ నిరసనలు

గోదావరిఖని,జూలై 1: బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా ఈ నెల 5 నుంచి 12వరకు సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడుతామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. భాస్కర్‌రావు భవన్‌లో సోమవారం ఆయన మాట్లాడారు. 2015 లో కేంద్ర ప్రభుత్వం ఎంఎంఆర్ చట్టాన్ని మార్చి దేశం లోని నూతన బొగ్గు గనులను ప్రభుత్వ రంగాలైనా కోల్ ఇండియా, సింగరేణి కాలరీస్‌కు ఇవ్వకుండా ప్రైవేట్ వారికి వేలం ద్వారా ఇచ్చేందుకు నిర్ణయం తీసుకుందని ఆరోపించారు. వేలం వేయకుండా సింగరేణికి బొగ్గు గనులు దక్కేలా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నూతన బొగ్గు గనులను వేలం వేయడకుండా సింగరేణి కే చెందేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 5నుంచి 12వరకు ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఇక్కడ యూనియన్ కేంద్ర ఉపాధ్యాక్షుడు ఎల్ ప్రకాశ్, ఉపప్రధాన కార్యదర్శులు వైవి రావు, మడ్డి ఎల్లాగౌడ్, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, కందుకూరి రాజరత్నం, జూపాక రాంచందర్, ఆరెల్లి పోశం, గండి ప్రసాద్, ఆకునూరి శంకరయ్య బండి మల్లేశ్, సంపత్, రెడ్డి వెంకటస్వామి, ఉప్పులేటి తిరుపతి, కలవేణి రాజేశ్, బండారి శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, బుర్ర భాస్కర్, కనకరాజు ఉన్నారు.

గుర్తింపు రద్దు చేయాలి

పెద్దపల్లి, జూలై1: నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో సోమవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ వినతి పత్రం అందజేశారు. జిల్లాలోని పలు ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఇష్టానుసారంగా పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, డ్రెస్సులు, టై, బెల్ట్ సంబంధిత స్టేషనరీ అమ్ముతూ తల్లిదండ్రులను ఆర్థిక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ నాయకులు తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జిల్లాల ప్రశాంత్, నాయకులు గద్దల సిద్ధార్థ, రోషన్, విష్ణు వినతి పత్రం ఇచ్చిన వారిలో ఉన్నారు.

ప్రజావాణి అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

కలెక్టర్ కోయ శ్రీహర్ష

దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, జూలై 1(నమస్తే తెలంగాణ): ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులకు అధికారులు ప్రాధాన్యమిచ్చి సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ, జీవి శ్యాంప్రసాద్ లాల్ లతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ధరణి దరఖాస్తులపై ప్రస్తుత స్థితిగతులను ఆన్‌లైన్ లో స్వయంగా పరిశీలించిన కలెక్టర్ వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత తహసీల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు. పెద్దపల్లి మండలం చందపల్లికి చెందిన రంగు సతీశ్ కుమార్ తమ వ్యవసాయ భూమికి ఎస్సారెస్పీ డీ-83 కెనాల్ ద్వారా పిడుగు బండల దగ్గర వచ్చే చిన్న నీటి కాలువను పూడ్చి వేశారని, దీంతో తన పొలంతో పాటు మరో 5 నుంచి 10 ఎకరాల భూమికి సాగునీరు అందడం లేదని, ఈ కాలువను మళ్లీ తీయించి తమ పొలాలకు నీళ్లు అందించాలని కోరుతూ దరఖాస్తు ఇచ్చారు. అవసరమైన చర్యలు తీసుకొని నివేదిక సమర్పించాలని కలెక్టర్ పెద్దపల్లి ఆర్డీవోకు సూచించారు. అక్కెపల్లి ఆర్టీ-3 భూ సేకరణ కింద గ్రామ శివారులోని 564 ప్రాజెక్ట్ నెంబర్‌కు తనకు మొదటి పేమెంట్ వచ్చిందని గెజిట్ ఆర్‌అండ్‌ఆర్‌లో పేరు తప్పుగా నమోదైందని, సరిచేసి రెండో పేమెంట్ వచ్చేలా చూడాలని కోరుతూ మంథని మండలం అక్కెపల్లి గ్రామానికి చెందిన ఎండీ రియాజ్ దరఖాస్తు చేసుకున్నారు. పెద్దపల్లి మండలం సబ్బితం పంచాయతీ కార్యదర్శి విధుల్లో అలసత్వం చూపుతున్నారని, అతనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామానికి చెందిన సుద్దాల సతీశ్ గౌడ్ ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారికి కలెక్టర్ సూచించారు. జిల్లా అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

నా కొడుకులు బువ్వ పెడుతలేరు..

మాది పెద్దపల్లి మండలం అప్పన్నపేట గ్రామం. నా భర్త మధునయ్య కాలం జేసిండు. నాకు ఇద్దరు కొడుకులు. నా పేరు మీదున్న సర్వే నెం. 705లో ఉన్న 14గుంటల భూమిని నా ఇద్దరు కొడుకులు వాళ్ల పేరు మీద చేసుకున్నరు. నాకు బువ్వ పెడుతలేరు. నన్ను ఇంట్ల కెల్లి ఎల్లగొట్టిన్లు. ఐదువందలకు రూము కిరాయికి తీసుకొని ఉంటున్న. నా భూమి నాకు ఇప్పించండి. నేనే ఏదోటి జేసుకొని బతుకుత.

-హనుమల కమలమ్మ, పెద్దపల్లి మండలం అప్పన్నపేట

ప్రజలతో మమేకమై పనిచేస్తే గుర్తింపు

ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు


జడ్పీటీసీని సన్మానిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

సుల్తానాబాద్, జూలై 1:ప్రజా ప్రతినిధులు ప్రజలతో మమేకమై పనిచేస్తే గుర్తిం పు లభిస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయ రమణారావు అన్నారు. సుల్తానాబాద్ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, ఎంపీటీసీల వీడ్కోలు సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఐదేళ్ల కాలంలో గ్రామాల అభివృద్ధికి ఎంపీటీసీలు చేసిన కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశంలో సభ దృష్టికి పలువురు ఎంపీటీసీలు వివిధ సమస్యలను తీసుకు రాగా వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు అనంతరం ఎంపీపీ, ఎంపీటీసీలను వివిధ శాఖల అధికారులు, పార్టీ నాయకులు సన్మానించారు. అనంతరం జడ్పీటీసీ వినుపాల స్వరూప ప్రకాశ్ రావును సన్మానించారు. ఎమ్మెల్యేను జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీటీసీలు సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీడీవో దివ్యాదర్శన్ రావు, ఎంపీటీ సీలు, సింగిల్ విండో చైర్మన్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులకు సన్మానం

కేశోరాంలో కాంట్రాక్టు కార్మికులకు సన్మానం చేస్తున్న యూనియన్, యాజమాన్యం

పాలకుర్తి, జూలై1: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారంలో ఉద్యోగ విరమణ పొందిన కాంట్రాక్టు కార్మికులకు యాజమాన్యంతో సన్మానం చేయించినట్లు యూనియన్ అధ్యక్షుడు కౌశికహరి తెలిపారు. యాజమాన్యం మొదటిసారిగా కాంట్రాక్టు కార్మికులను సైతం గుర్తించి, సన్మానం చేసింద న్నారు. రిటైర్డ్ కాంట్రాక్టు కార్మికులకు యాజమాన్యం బహు మతులు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో కర్మాగారం హెచ్ఆర్ వైస్ ప్రెసిడెంట్ పార్థసారథి, సదానందం, యూనియన్ ప్రధానకార్యదర్శి మాదాసు శ్రీనివాస్, నాయకులు పెరు మాళ్ల రమేశ్, బత్తిని సతీశ్ గౌడ్, చిలగానిశ్రీనివాస్, బైరం మల్లయ్య, వేల్పుల సంపత్, బూర్ల శ్రీనివాస్, ముల్కనూరి శ్రీధర్, బైరి రామకృష్ణ, కాంపెల్లి సుధాకర్, కొమ్ముశ్రీనివాస్, కొండ పల్కల రవి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నిధులు ఇప్పించాలని వినతి

పెద్దపల్లి టౌన్, జూలై 1: విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని కోరుతూ పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావుకు సుప్మా ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భగా ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాల చైర్మన్లు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, పీజీ కళాశాలకు రావాల్సిన పెండింగ్ ఫీజురీయింబర్స్మెంట్ రాక కళాశాలల నిర్వాహకులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని ఆవేదన చెందారు. సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి రావాల్సిన పెండింగ్ నిధులు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ యెల్లంకి శ్రీనివాస్, శ్రీవాణి కళాశాల చైర్మన్ శశాంక్, సాదన కళాశాల చైర్మన్ రవీందర్, వాసవి డిగ్రీ కళాశాల చైర్మన్ కుమార్‌లు ఉన్నారు.

సర్దార్ సర్వాయిపాపన్న విగ్రహానికి భూమి పూజ

కాల్వశ్రీరాంపూర్, జూలై1: మండల కేంద్రంలో సర్దార్ సర్వాయిపానన్న విగ్రహా ఏర్పాటుకు సోమవారం భూమి పూజ చేశారు. పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి విరాళం అందిస్తానని డీసీసీ ప్రధాన కార్యదర్శి పుల ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు. మాజీ సర్పంచ్ తులా మనోహర్‌రావు, నాయకులు శ్రీకాంత్, తిరుపతి, రాజ్‌కుమార్, బుర్ర చిరంజీవి, రవీందర్, నారాయణ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325755

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

పోస్టల్ ఉద్యోగులకు వీడ్కోలు

ఓదెల, జూలై 1: కొలనూర్ సబ్ పోస్టాఫీస్ నుంచి ఇతర ప్రాంతాలకు బదిలీ, ప్రమోషన్‌పై వెళ్తున్న అధికారులకు తోటి ఉద్యోగులు సోమవారం వీడ్కోలు పలికారు. ఎస్‌పీఎం గరిగె రాజు ప్రమోషన్‌పై సికింద్రాబాద్‌లో సీతాఫల్‌మండికి హెచ్ఎస్‌జీ-2గా, కొత్తపల్లి బీపీఎం నారగోని సదానంద కోటి కుందనపల్లి(రామగుండం)కు బదిలీపై వెళ్తున్నారు. వీరిని కొలనూర్ సబ్ పోస్టాఫీస్ పరిధిలోని బీపీఎంలు, ఇతర సిబ్బంది సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో పోస్టల్ ఉద్యోగుల సంఘ నాయకుడు మాటూరి రత్నం, ఎస్‌పీఎం కొమురయ్య, బీపీఎంలు రాజకుమార్, అనిల్, తిరుపతి, సాగర్, రష్మిత, అరవింద్, పాషా పాల్గొన్నారు.

నేడు విండో దుకాణాల సముదాయం ప్రారంభం

ధర్మారం,జూలై1: మండల కేంద్రంలో సింగిల్ విండో గోదాంకు అనుబంధంగా నిర్మించిన దుకాణాల (షటర్స్) సముదాయాన్ని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం ప్రారంభిస్తారని విండో చైర్మన్ ముత్యాల బలరాంరెడ్డి తెలిపారు.సహకార శాఖ ద్వారా కేటాయించిన రూ.40 లక్షల నిధులతో 5 షటర్ల సముదాయాన్ని నిర్మించామని ఆయన వివరించారు. ఇట్టి షటర్లను విప్ ప్రారంభిస్తారని ఆయన వివరించారు.

కోదండ రామాలయంలో వేలం

కోల్‌సిటీ, జూలై 1: గోదావరిఖనిలోని శ్రీ కోదండ రామాలయం ఆవరణలోని ఏడు గదులను అద్దె కోసం ఈనెల 8న టెండర్ కం వేలం నిర్వహించనున్నట్లు ఈవో శంకరయ్య తెలిపారు. అదే రోజు ఉదయం 9 నుంచి ఆలయంలోని కార్యాలయంలో టెండర్ ఫారాలు లభిస్తాయనీ, మధ్యాహ్నం 12 గంటలకు టెండర్ బాక్సులో ఫారాలు వేయాలని పేర్కొన్నారు. వేలంలో ఏది ఎక్కువగా వస్తే అదే పరిగణలోకి తీసుకో నున్నట్లు తెలిపారు. మూడేళ్ల అద్దె ప్రాతిపదికన జరిగే వేలంలో పాల్గొనే వారు రూ.10వేలు డిపాజిట్ చేయాల్సి ఉంటుందన్నారు.

అనారోగ్యం భరించలేక..

పెద్దపల్లి టౌన్, జూలై 1: ముత్తారం మండల కేంద్రానికి చెందిన ఆకుల మొగిళి (49) అనారోగ్యం భరించలేక ఆత్మహత్య చేసుకున్నట్టు రామగుండం రైల్వే కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు. మొగిళి కొంత కాలంగా మానసిక సమస్యతో బాధపడుడుతన్నాడు. ఈక్రమంలో మానసికంగా కుంగిపోయి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడని వివరించారు. భార్య సమత, ఇద్దరు కొడుకులు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

ప్రజలకు అవగాహన కల్పించాలి

కమాన్‌పూర్, జూలై 1: నూతన న్యాయ చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తహసీల్దార్ అరీఫొద్దిన్‌కు సోమవారం బీఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. కొత్తగా వచ్చిన చట్టాలు అమలవుతున్నాయన్నారు. నాయకులు అనిల్ గౌడ్, లక్ష్మీమల్లు, నీలం శ్రీనివాస్, చొప్పరి శ్రీనివాస్ ఉన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ గణేశ్, షీటీం ఎస్ఐ రాజేంద్రప్రసాద్

పెద్దపల్లిరూరల్, జూలై 1 : మహిళలకు సంబంధించిన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉన్నప్పుడు ఎలాంటి సమస్యనైనా త్వరగా పరిష్కరించుకోవచ్చునని ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఎంగణేష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మహిళలకు సంబంధించిన పలు రకాల చట్టాలపై అవగాహన కల్పించారు. షీటీం ఎస్ఐ రాజేంద్రప్రసాద్, వంశీకృష్ణ, దయా అరుణ, చీఫ్‌లీగల్ ఏయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎన్.శ్రీనివాస్, జెండర్ స్పెషలిస్టు సుచరిత, స్వప్న, సంధ్య, అశ్రిత, సంధ్యారాణి, ఆస్మా తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి పాటు పడాలి

పెద్దపల్లిరూరల్, జూలై 1 : రైతుల సంక్షేమానికి కృషి చేయాలని జిల్లా ఇన్‌చార్జి సహకారాధికారి ఎస్ రామానుజాచారి తెలిపారు. అప్పన్నపేట సింగిల్ విండో కార్యాలయ సమావేశ మందిరంలో చైర్మన్ చింతపండు సంపత్ అధ్యక్షతన సోమవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జిల్లా ఇన్‌చార్జి సహకారాధికారి మాట్లాడుతూ..రైతులకు ఆమోదయోగ్యమైన ఎరువులు,విత్తనాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. అనంతరం రైతుబంధుపై రైతుల నుంచి అభిప్రాయాలు తెలుసుకున్నారు. సమావేశంలో చైర్మన్ సంపత్, సీఈవో గడ్డి తిరుపతి, డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

రైతు భరోసాపై అభిప్రాయ సేకరణ

కమాన్‌పూర్, జూలై 1: గుండారం రాజేంద్ర నగర్‌లో గల రైతు వేదికలో పీఏసీస్, వ్యవసాయ వాఖ ఆధ్వర్యంలో రైతు భరోసాపై సోమవారం అభిప్రాయాల సేకరణ నిర్వహించారు. అధికారులు రైతులను అభిప్రాయాలు కోరగా పలువురు రైతులు వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఇనంటి భాస్కరరావు, మండల వ్యవసాయ అధికారి ప్రమోద్‌కుమార్, వైస్ చైర్మన్ తిరుపతి, డైరెక్టర్లు, ఏఈఓలు పాల్గొన్నారు.

సాగు భూములకు రైతు బంధు ఇవ్వాలి

సుల్తానాబాద్ రూరల్,జూలై1: పదెకరాల లోపు వ్యవసాయ భూములు ఉండి సాగు చేసుకునే వారికే రైతుబంధు ఇవ్వాలని చిన్నకల్వల సింగిల్ విండో చైర్మన్ మోహన్‌రావు అన్నారు. చిన్నకల్వల పీఏసీఎస్ ఆధ్వర్యంలో సోమవారం రైతు భరోసాపై రైతుల అభిప్రాయ సేకరణ, ప్రత్యేక మహాజన సభ నిర్వహించారు. రైతుల అభిప్రాయాలు సేకరించారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ అశోక్ కుమార్, సీఈవో వల్లకొండ రమేశ్, పాలక వర్గం సభ్యులు, రైతులు, సంఘం సిబ్బందితో పాటు తదితరులు ఉన్నారు.

ముత్తారం, జూలై1: మండలం కేంద్రంలోని సింగిల్ విండో రైతువేదికలో సింగిల్ విండో చైర్మన్ అల్లాడి యాదగిరి రావు ఆధ్వర్యంలో ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహించగా మండలంలోని రైతులు హాజరై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఎ గ్రేడ్ లో ఎందుకు చేర్చడం లేదని రైతులు డిమాండ్ చేశారు. ఇక్కడ ఎవో చిందం శ్రీకాంత్ , సంఘం సిఈఓ దాసరి ప్రసాద్ , సంఘం డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

వైద్యులకు సన్మానం

ధర్మారం, జూలై 1: జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తలమక్కి రవీందర్ శెట్టి అధ్వర్యంలో నందిమేడారంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ధర్మారం మండల కేంద్రంలోని సూర్యఆదిత్య, సంజీవని దవాఖాన డాక్టర్లను సన్మానించారు. జాతీయ తపాలా దినోత్సవాన్ని పురస్కరించుకుని పోస్టాఫీస్ ఉద్యోగులను క్లబ్ అధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు వీందర్ శెట్టి,రీజియన్ అడ్వైజర్ అనంతుల శివప్రసాద్, రాజేందర్, జోన్ చైర్ పర్సన్ డాక్టర్ కామనీ శ్రీనివాస్, కార్యదర్శి పుచ్చకాయల మునీందర్, లయన్స్ క్లబ్ వైస్ ప్రెసి డెంట్-3 నాడెం శ్రీనివాస్,కార్యదర్శి లయన్ ఎండి ముజాయిద్, కోశాధికారి కట్ట రమేష్, ధరణి మహిళ క్లబ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ లయన్ పుచ్చకాయల శకుంతల, మిట్టపల్లి చంద్రకాంతరెడ్డి, పుప్పులంచ దయానంద్ పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్స్ డే

మంథని, జూలై 1: సహాయ చారిటబుల్ ట్రస్టు, లయన్స్ క్లబ్ ఆఫ్ మంథని ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అశ్విని దవాఖాన డాక్టర్ సాయి కుమార్, శ్రీరామ దవాఖాన డాక్టర్ కొట్టే కుమా ర్‌లను సన్మానించారు. కార్యక్రమంలో ట్రస్టు గౌరవ అధ్యక్షుడు తూము రవీందర్ పటేల్, ట్రస్ట్ అధ్యక్షుడు మేడగొని వెంకటే ష్, కార్యదర్శి బుద్ధార్థి సతీష్ కుమార్, డైరెక్టర్ ఐతు డేవిడ్, సభ్యులు మోత్కూరి శ్రీనివాస్, శశి పాల్గొన్నారు.

జూలపల్లి, జూలై 1 : జూలపల్లిలో పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో 'డాక్టర్స్ డే' నిర్వహించారు. మండల వైద్యాధికారి సంపత్‌రెడ్డిని సన్మానించారు. పులువురికి స్వీట్లు పంచి పెట్టి వైద్యుల సేవలు కొనియాడారు. ఇక్కడ సీహెచ్‌వో కలీమొద్దీన్, సంఘం గ్రామాధ్యక్షుడు మేర్గు రమేశ్, ప్రధాన కార్యదర్శి సిరిపురం సత్యం, ఉపాధ్యక్షులు కొండ సత్యనారాయణ, కోడూరి రాజేశ్వర్, సహాయ కార్యదర్శి సంబారి ఆంజనేయులు, కార్యనిర్వహణ కార్యదర్శి బైరి భూమయ్య, నాయకులు రుద్ర రాజేశం, దీకొండ సంతోష్, దీకొండ వెంకటేశ్, నాగుల శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రామగిరి, జూలై 1: డాక్టర్స్ డే పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో ప్రకృతి వైద్య నిపుణురాలు డాక్టర్ శరణ్య యాదవ్‌ను సోమవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో క్లబ్ సెక్రెటరీ కేశవరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ కనకయ్య, సభ్యులు కళాధర్ రెడ్డి, సురేశ్, దొడ్ల శ్రీనివాస్, మధుకర్, సత్యరెడ్డి తదితరులున్నారు.

కోల్‌సిటీ, జూలై 1: రామగుండం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సిమ్స్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు, సింగరేణి వైద్యాధికారి కిరణ్ రాజ్‌కుమార్, నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ నిరంజన్, ఎన్టీపీసీ డాక్టర్ రామ్ లహిరి, డాక్టర్ సమరత్ దాస్ గుప్తా, డాక్టర్ ఎల్.శ్రీకాంత్, డాక్టర్ కే.వెంకటేశ్వర్లుతోపాటు చార్టడ్ అకౌంటెంట్స్ సత్యనారాయణను సన్మానించి జ్ఞాపికలు బహుకరించారు. వైద్యులు ప్రాణదాతలతో సమానమనీ, కరోనా విపత్తు సమయంలో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ఎంతోమందిని రక్షించారన్నారు. పీఎస్‌టీలు మల్లికార్జున్, ఎల్లప్ప, గోవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షురాలు తానిపర్తి విజయలక్ష్మి, జోనల్ చైర్‌పర్సన్ రాజేందర్, సీనియర్ సభ్యులు గంగాధర్, తిలక్ చక్రవర్తి, బంక రామస్వామి, గోపాల్‌రావు, కళావతి, మనీషా గర్వాల్, శశికళ, రంగమ్మ భిక్షపతి, గుండ రాజు, తిరుపతి లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

రూ.వంద కోట్లతో అభివృద్ధి పనులకు టెండర్లు

డ్రైనేజీని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

కోల్‌సిటీ, జూలై 1: రామగుండం నగర పాలక సంస్థ ద్వారా రూ.వంద కోట్లతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచామనీ, మరో రూ. 20 కోట్ల విలువైన పనులు వివిధ దశల్లో ఉన్నాయని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ తెలిపారు. రామగుండం మేయర్ అనిల్‌కుమార్, వివిధ విభాగాల అధికారులతో కలిసి 38వ డివిజన్ ఇందిరానగర్, సంజయ్‌నగర్, శాంతినగర్ తదితర ప్రాంతాల్లో సోమవారం పర్యటించారు. నగరంలో వసతుల కల్పనలో సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్ తదితర పరిశ్రమలను భాగస్వాములను చేసి ఆయా సంస్థల సీఎస్సార్ నిధులతో కూడా అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. స్థలం ఉన్న పేదలకు ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం త్వరలో రూ.5లక్షలు మంజూరు చేస్తుందని చెప్పారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు జంగపల్లి సరోజన, మహంకాళి స్వామి, బొంతల రాజేశ్, ముస్తఫా, కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్, ఈఈ రామన్, తహసీల్దార్ కుమారస్వామి, డిప్యూటీ డీఎంహెచ్ఓ కృపాబాయ్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

'జిల్లా గణాంకదర్శిని' విడుదల

పెద్దపల్లి, జూలై1:జిల్లా గణాంకదర్శిని (డిస్ట్రిక్ట్ హ్యాండ్ బుక్ ఆఫ్ స్టాటిస్టిక్స్ 2022 -23) పుస్తకాన్ని జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు జే అరుణ శ్రీ, జీవీ శ్యామ్ ప్రసాద్ తో కలిసి కలెక్టర్ కోయ శ్రీ హర్ష విడుదల చేశారు. గణాంక దర్శినిలో జనాభా, వాతావరణం, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమం, విద్య, రవాణా, కమ్యూనికేషన్, బ్యాంకింగ్, ఫైనాన్స్, ఎకానమీ, సోషల్ సెక్యూరిటీకి సంబంధించిన అంశాలు వివరంగా ఉంటాయని తెలిపారు. జడ్పీ సీఈవో గంప రవీందర్, జిల్లా అధికారులు, ఉపగణాంక అధికారులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు

పెద్దపల్లి, జూలై1: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతారెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో మున్సిపల్ సిబ్బందికి పనిముట్లు, గ్లౌజ్‌లు, ఇతర సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఆకుల వెంకటేశ్, జూనియర్ అసిస్టెండ్ రమాకా